గ్రీన్‌ఫీల్డ్ నిర్వాసితులకు భూమికి బదులు భూమి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ డిమాండ్
- న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అవుటర్ రోడ్డు నుంచి ఆకుతోటపల్లి వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న 330 ఫీట్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు భూసేకరణలో.. భూ నిర్వాసితులకు భూమికి భూమి లేదా ఎకరాకు రూ.ఐదు కోట్లు, 1000 గజాల స్థలం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని ఆర్‌డిఒ కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య అధ్యక్షతన గ్రీన్‌ఫీల్డ్ రహదారి భూ బాధితుల సదస్సును శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. రోజురోజుకూ భూసేకరణ అంశం వివాదాస్పదంగా మారుతుందన్నారు. నష్టపరిహారం తేల్చకుండా, కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం ఏకపక్షంగా భూములను నోటిఫై చేసి సర్వే పనులు మొదలుపెట్టారని తెలిపారు. దాంతో పనులను రైతులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని, పోలీసుల భద్రత మధ్య సర్వే పనులు చేపడుతున్నారన్నారు. అవుటర్ నుంచి ఆమనగల్లు సమీపంలోని ఆకుతోటపల్లి వరకు 41 కిలోమీటర్ల మేర రోడ్డు కోసం 4,725 రైతుల నుంచి ఎకరాలు 1004.22 సేకరిస్తున్నట్టు తెలిపారు. పరిహారం విషయంలో స్పష్టత లేకపోవడంతో భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరన్నారు. ఇబ్రహీంపట్నం, ఫిరోజ్‌గూడ, కొంగరకలాన్, కందుకూరు మండలంలోని వేమూరు, తిమ్మాపురం, రాచులూరు, గుమ్మడవల్లి, పంజాగూడ, మీర్‌ఖాన్‌పేట్, ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి, యాచారం మండలం కొరిమిద్ద, కడ్తాల్ మండలం ముద్వీన్ గ్రామాల్లో భూ సేకరణ జరుగుతుందని తెలిపారు. రైతులకు పరిహారం తెల్చేవరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

భూ పోరాట కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా భూ పోరాట కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్‌గా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రాంచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా రైతులు.. వెంకటేష్‌గౌడ్ (రావిరాల), బాల్కం తిరుపతి (బేగంపేట), చంద్రయ్య, ఈ.లింగం (ఆకుతోటపల్లి), సురేష్ (పోతుబండా తండా), శాంతమ్మ (గాజుల బురుజు తండా)తో పాటు మండల కమిటీ సభ్యులు బుడ్డీరపు శ్రీనివాస్, శ్రీరాములు, సిపిఎం నాయకులు బాలరాజు, రఘు, శ్రీను, తలకొండపల్లి, ఆమనగల్ మండలానికి చెందిన పెంటయ్య, శివశంకర్, మహేశ్వరం నుంచి ఏర్పుల శేఖర్‌ను ఎన్నుకున్నారు.

పిఎంఎవై కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

- మెట్రో ఫేజ్ - II ను జెవిగా చేపట్టాలి..
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.పది వేల కోట్లు కేటాయించండి..
- కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని కేంద్ర మంత్రికి సిఎం తెలియజేశారు. పిఎంఎవై (యూ)... పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖలపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పిఎంఎవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని... ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-II కింద ఆరు కారిడార్లను గుర్తించామని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు సిఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇందులో కారిడార్ -IV: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్ -V: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-VI: ఎంజిబిఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-VII: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-VIII: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- IX: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని.. ఇందులో మొదటి అయిదు కారిడార్లకు సంబంధించి (76.4 కి.మీ.) డిపిఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డిపిఆర్లు ఆమోదించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యం (జెవి) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు.



సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్‌టిపిల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. ఇందుకోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సిఎస్ఎంపి) తయారు చేశామని కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సిఎస్ఎంపిని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసిందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్ నగరంలో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యుజిడి) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు...

పిఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించండి..

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులకు నిరంతరం సాగు నీరు అందించేందుకు వీలుగా పీఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి కుసుమ్ -సీ ఎఫ్ఎల్ఎస్ కాంపొనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ బలోపేతానికి రూ.488 కోట్ల అంచనా వ్యయంతో 9 ప్రాజెక్టు నివేదికలను కేంద్రానికి సమర్పించామని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సిఎం, డిప్యూటీ సిఎం కోరారు. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్‌డిఎస్-ఎస్)లో తెలంగాణ డిస్కమ్‌లను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ) ఇచ్చిన రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను తగ్గించాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్త పునరుత్పత్తి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి రెండు సంవత్సరాలకు పైగా సమయం పడుతుందని.. అందువల్ల ఆర్‌పీపీఓ లక్ష్యాలను చేరుకోలేకపోయినందుకు విధించే జరిమానాలు మాఫీ చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పునరుత్పత్తి విద్యుత్ నిర్వహణ కేంద్రాల అప్‌గ్రేడేషన్‌కు అవసరమయ్యే నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమీక్షలో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్, ప్రజాసంబంధాలు) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి అభినందనలు...

తెలంగాణ రాష్ట్రానికి రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి దేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలంటున్నారని, అందులో తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలిపారు.

దేశవ్యాప్తంగా ఈ ఏడాది కోటి ఇళ్ల నిర్మాణం

- తెలంగాణ వాటాకంటే ఎక్కువే మంజూరు చేస్తాం
- కరీంనగర్ సభలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మిస్తాం. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువే ఇండ్లు మంజూరు చేస్తాం. ఈ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందన్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా. పదేండ్లలో కేంద్రం నుంచి రూ.లక్షల కోట్లు తెలంగాణకు కేటాయిస్తే సకాలంలో ఖర్చు చేయడంలో రాష్ట్ర సర్కారు విఫలమైంది. యుటిలైజేషన్ సర్టిఫికేట్ (యూసీ)ని సమర్పించడంలో జాప్యం వల్లే కేంద్రం నుంచి నిధులు ఆగిపోతున్నాయి' అని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనులను ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగించారు. పదేండ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను తెలంగాణాభివృద్ధి కోసం ఖర్చు చేశామన్నారు. పన్నుల రూపేణా రూ.2.3 లక్షల కోట్లు, వివిధ పథకాల కింద రూ. 6.2 లక్షల కోట్లు కేటాయించామని వివరించారు. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద కూడా రాష్ట్రానికి రూ.లక్ష కోట్లు కేటాయించామని తెలిపారు. ఈ ఆర్థిక (2024-25) సంవత్సరంలోనే రూ.21వేల కోట్లు కేటాయించేలా బడ్జెట్ అంచనాలను రూపొందించినట్టు చెప్పారు.

ప్రజావాణికి 8,603 దరఖాస్తులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 8,603 దరఖాస్తులు అందాయి. అందులో సింహభాగంగా 8,100 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి అధికారి దివ్య దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 252, విద్యుత్ శాఖకు 110, రెవెన్యూ శాఖకు 51, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 85 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు.

Utkarsh Small Finance Bank
Aapki Ummeed Ka Khaata
(A Scheduled Commercial Bank)

జోనల్ ఆఫీస్ : డోర్ నెం.7-1-24/2/సి, 5వ అంతస్తు, ధాన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్స్‌ల్యాండ్స్, బేగంపేట్, హైదరాబాద్-500016
రిజిస్టర్డు ఆఫీస్ : ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఎయిర్‌పోర్ట్ రోడ్), సెహ్మల్‌పూర్, కాజీ సరాయ్, హర్హువా, వారణాసి, ఉ.ప్ర-221105

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన

ఇందమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిసెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ చట్టం,2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ అధీకృత అధికారి సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తం తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేసినారు. రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్-8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీన **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్** వారికి దిగువ వివరించిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్13, సబ్-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

క్ర. సం.	బ్రాంచ్ పేరు	ఖాతా పేరు	రుణగ్రహీత / హామీదారు పేరు (ఆస్తి యజమాని)	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీపడిన మొత్తం
1	హైదరాబాద్	154214000 0006873	శ్రీ రవి నాగరాజు తండ్రి శ్రీనివాసరావు (రుణగ్రహీత) & శ్రీమతి రవి పద్మ భర్త రవి నాగరాజు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)	09/05/2024	21/01/2025	₹ 3,55,774/-
ఆస్తి/ల వివరణ : డోర్ నెం.1-40, సర్వే నెం.551/2, గ్రామం & పంచాయతి పెద్దివారిపాలెం, వార్డు నెం.1, మండలం - పర్చూరు, జిల్లా-ప్రకాశం (ఆం.ప్ర)-523169 లోని స్థిరాస్తి మొత్తం భాగం. విస్తీర్ణం 291.75 చ.గజాలు. ఆస్తి సరిహద్దులు: తూర్పు : రవి శ్రీనివాస్ సైట్ 148 లింక్‌లు, పడమర : కాపు భాగ్యలక్ష్మి సైట్ 146 లింక్‌లు, ఉత్తరం : 15 అ.లు, దీని & కొల్లా రమేష్ ఆస్తి మధ్య ఉమ్మడి గల్లీ, దక్షిణం : కొడవలి పోతురాజీ స్థలం 41 లింకులు.						
2	హైదరాబాద్	154214000 0006273	శ్రీ మాగంటి ప్రకాశ రావు తండ్రి మాగంటి రంగరావు (రుణగ్రహీత & తనఖాదారు) & శ్రీమతి మాగంటి సుజాత భర్త మాగంటి రంగారావు (సహ-రుణగ్రహీత)	27/09/2024	21/01/2025	₹ 6,67,337.28/-
ఆస్తి/ల వివరణ : డోర్ నెం.287/3, డోర్ నెం.60 దగ్గర, వార్డ్ నెం.9, గ్రామం-మామిళ్లపల్లి, అరేమండ, గ్రామ పంచాయతీ-గాయంవారిపాలెం, మండలం-పొన్నూరు, ఉప జిల్లా-చేబ్రోలు, జిల్లా-గుంటూరు (ఆంధ్రప్రదేశ్)-522316 లోని ఆస్తి మొత్తం భాగం. విస్తీర్ణపు ఏరియా-145.2 చ.గ.లు. ఆస్తి సరిహద్దులు : తూర్పు : నాలి శ్రీనివాసరావు ఇల్లు మరియు స్థలం, పడమర : డొక్కు నాగభూషణం యొక్క స్థలం, ఉత్తరం : ఈ స్థలం నుండి 4.5 అ.ల వెడల్పు స్థలం మరియు నలి తేజేశ్వరరావు 4.5 అ.ల వెడల్పు సైటు, దక్షిణం : చిరసాని బసివి రెడ్డి స్థలం.						
3	హైదరాబాద్	154214000 0006875	శ్రీ పటాన్ సుభాని తండ్రి మస్తాన్ వలి (రుణగ్రహీత) & శ్రీమతి పటాన్ రజియా బేగం భర్త పటాన్ సుభాని (సహ-రుణగ్రహీత & తనఖాదారు)	03/10/2024	21/01/2025	₹ 7,54,116.48/-
ఆస్తి/ల వివరణ : డోర్ నెం.1-19, సర్వే డి.నెం.332/2, యడ్లపాడు మండలం, యడ్లపాడు గ్రామం, యడ్లపాడు గ్రామపంచాయతీ &మండలం, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, పల్నాడు జిల్లాలోని కమర్షియల్ ఆస్తి మొత్తం భాగం. విస్తీర్ణం 191.91 చ.గ.లు లేదా 160.43 చదరపు మీటర్ల ఖాళీ స్థలం, ఈ క్రింది సరిహద్దులు : తూర్పు: సి-షెడ్యూల్‌లోని ఇల్లు-40 అ.లు, పడమర : షేక్‌జాన్ సైదా స్థలం, ఉత్తరం : ఎన్.ఎన్.పి.కలువ-23.6 అ.లు, దక్షిణం : పంచాయతీ బజార్.						
4	హైదరాబాద్	154214000 0006464	గుజ్జుల మోజేష్ తండ్రి నాగభూషణ ఎం (రుణగ్రహీత), ఉజ్జుల సుధా రాణి భర్త గుజ్జుల మోజేష్ (సహ-రుణగ్రహీత) & గుజ్జుల నాగభూషణ ఎం తండ్రి గుజ్జుల శ్రీరామమూర్తి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)	12/02/2024	22/01/2025	₹ 5,77,120/-
ఆస్తి/ల వివరణ : ఇంటినెం.1-143, విస్తీర్ణం 222 చ.గ.లు, సర్వే నెం.69/1, గ్రామం & పంచాయతీ కుదరవల్లి, నందివాడ మండలం, కృష్ణా జిల్లా, అంధర్ ప్రదేశ్-521321 లోని ఆస్తి మొత్తం భాగం. ఆస్తి సరిహద్దులు : తూర్పు : పంచాయతి రోడ్డు, పడమర : పంచాయతి రోడ్డు, ఉత్తరం : కమ్యూనిటీ హాల్, దక్షిణం : గుజ్జుల కుమారి ఆస్తి.						
5	హైదరాబాద్	154214000 0006605	శ్రీమతి మల్లారపు కృష్ణ ప్రియ భర్త మల్లారపు వెంకటపతిరాజు (రుణగ్రహీత & తనఖాదారు) శ్రీ మల్లారపు వెంకటపతిరాజు తండ్రి ఏడుకొండలు (సహ-రుణగ్రహీత)	03/10/2024	22/01/2025	₹ 9,54,947.39/-
ఆస్తి/ల వివరణ : ప్లాట్ నెం.48, డోర్ నెం.5- 30 దగ్గర, సర్వే డి.నెం.357/1 విస్తీర్ణంలో ఎక 2-26 సెంట్లు మరియు సర్వే డి.నెం.359/5 విస్తీర్ణంలో ఎక 6.13 సెంట్లు, పూర్తి విస్తీర్ణంలో 8-49 సెంట్లు, ఈ భూమి విస్తీర్ణం 2285 చ.గ.ల స్థలం, కర్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయతీ, నరసరావుపేట రిజిస్ట్రార్ జిల్లా, బాపట్ల ఉప జిల్లా, గుంటూరు జిల్లాలోని ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు : తూర్పు 33 అ.ల వెడల్పు రోడ్డు సరిహద్దు, పడమర : ఇతరుల స్థలం సరిహద్దు, ఉత్తరం : ప్లాట్ నెం.47 స్థలం సరిహద్దు, దక్షిణం : ప్లాట్ నెం.49 సైట్ సరిహద్దు.						
6	హైదరాబాద్	154214000 0006171	శ్రీమతి కొంగల మణిమ్మ భర్త కొంగల వెంకన్న (రుణగ్రహీత & తనఖాదారు) శ్రీ కొంగల వెంకన్న తండ్రి కొంగల కోటయ్య (సహ-రుణగ్రహీత)	05/11/2024	22/01/2025	₹ 7,28,725.79/-
ఆస్తి/ల వివరణ : ఆర్.ఎస్.నెం.12/4డి2, డోర్‌నెం.4-18, గగద్రపురం ప్రాంతం, బొమ్ములూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521301లోని ఆస్తి మొత్తం భాగం. విస్తీర్ణపు ఏరియా 108 చ.గ.లు. ఆస్తి సరిహద్దులు : తూర్పు : చిట్టూరి రాజు స్థలం, పడమర : గుడివాడ నుండి పామర్రు రోడ్డు, ఉత్తరం : కొండ్రు రామస్వామి స్థలం, దక్షిణం : లబ్బా సంగీతరావు స్థలం మరియు ఇల్లు.						
7	హైదరాబాద్	154214000 0006553	శ్రీ మామిడిపల్లి రత్నం రాజు తండ్రి మామిడిపల్లి మోషే (రుణగ్రహీత & తనఖాదారు) & శ్రీమతి మామిడిపల్లి నీలిమ భర్త మామిడిపల్లి రత్నం రాజు (సహ-రుణగ్రహీత)	02/09/2024	24/01/2025	₹ 3,46,130.81/-
ఆస్తి/ల వివరణ : ఓపెన్‌ప్లాట్, డోర్‌నెం.6-139 దగ్గర, వార్డ్ నెం.13, అసెస్‌మెంట్ నెం.1028, మామిడిపల్లి వ్యాన్ స్ట్రీట్, మాధవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, పశ్చిమగోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్)లోని ఆస్తి మొత్తం భాగం. విస్తీర్ణపు ఏరియా 145 చదరపు. గజాలు. ఆస్తి సరిహద్దులు: తూర్పు : లూథర్న్ చర్చి స్థలం, పడమర : బయ్యే ఆనందరావు యొక్క ఆర్‌సిసి బిల్డింగ్, ఉత్తరం : మామిడిపల్లి రత్నరాజు మరియు ఉమ్మడి మార్గం, దక్షిణం : స్థలం మరియు సాడే పేరయ్య, శిరింగుల ధర్మయ్య మరియు ఇతరుల ఇల్లు.						
8	హైదరాబాద్	154214000 0006299	శ్రీ ఇల్లిందల రాజేష్ మోహన్ తండ్రి ఇల్లిందల శ్రీను (రుణగ్రహీత) & శ్రీ ఇల్లిందల శ్రీను తండ్రి ఇల్లిందల ఆశీర్వాదం (సహ-రుణగ్రహీత & తనఖాదారు)	05/11/2024	24/01/2025	₹ 5,59,713.50/-
ఆస్తి/ల వివరణ : ఆర్.ఎస్.నెం.813, డోర్ నెం.1-27/1, రామాలయం దగ్గర, గొల్లగూడెం గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఉంగుటూరు మండలం, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్-534411 లోని ఆస్తి మొత్తం భాగం. విస్తీర్ణం ఏరియా 96.26 చ.గ.లు. ఆస్తి సరిహద్దులు : తూర్పు : ఇల్లిందల సుబ్బారావు స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం : ఇల్లిందల ఆంజనేయులు ఇల్లు, దక్షిణం : ఇల్లిందల నాగేశ్వరరావు ఇల్లు.						

తేదీ : 25-01-2025
ప్రదేశం : హైదరాబాద్
సం/- (అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సిఐఎన్ : L65910MH1984PLC032639)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615,616మరియు617/ఎ, ఇంపీరియల్‌టవర్స్, 4వ అంతస్తు అమీర్‌పేట మెయిన్‌రోడ్డు హైదరాబాద్-500016, తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1) దుర్గ విజయప్రసాద్ వనచర్ల - 9493330003, 2) రమణారావు-9849271633, 3) రోహన్ సావంత్-9833143013

ఇ-వేలం విక్రయ నోటీసు- తాజా అమ్మకం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్ / శాఖ / రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీత(లు) / హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (09.01.2025)
లోన్ కోడ్ నం.: **M0268483** హైదరాబాద్ - అమీర్‌పేట మెయిన్ (శాఖ), మహమ్మద్ సలీమ్ (రుణగ్రహీత) సర్వర జహమ (సహ రుణగ్రహీత 1)	తేది: 08.11.2023, **రూ.36,92,380/-** (ముప్పై ఆరు లక్షల తొంభై రెండు వేల మూడు వందల ఎనభై రూపాయలు మాత్రమే)	తెలంగాణ-509321, రంగారెడ్డి, అమంగల్ మండలం, అమంగల్ గ్రామం వద్ద ఉన్న ప్లాట్ నం.48 మరియు 49, సర్వే నం.1473 , ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న పరిధి 123 చ.గ.లు. మరియు దానిపై నిర్మాణ ఇంటి బేరింగ్ నం.2-116/6ఎ (కొత్త) మరియు హద్దులు : ఉత్తరం : తిరుపతి రెడ్డి ప్లాట్, దక్షిణం : కె.లక్ష్మమ్మ ప్లాట్, తూర్పు : బి.రంగారెడ్డి ప్లాట్, పడమర : 15-0 వెడల్పు రోడ్డు.	రూ. 30,50,000/- (ముప్పై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 3,05,000/- (మూడు లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ. 44,40,574/- (నలభై నాలుగు లక్షల నలభై వేల ఐదు వందల డెభై నాలుగు రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 05.03.2025, ఉ॥11.00 గం.ల నుండి మ॥1.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 04.03.2025, సా॥ 4.00 గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ **www.piramalfinance.com/e-Auction.html** లేదా మా ఇ మెయిల్ **piramal.auction@piramal.com** ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫాసి యాక్ట్ క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ & ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.

తేది : 25.01.2025, ప్రదేశం : ఏ.పి. సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

SUIT SUMMONS & I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, MAHABUBNAGAR DISTRICT ::AT:: MAHABUBNAGAR
I.A. NO. 727 OF 2024
IN
O.S. NO. 5 OF 2022

Between:
Kumari Kavali Jangeeramma and Another .... Plaintiff's
And
M/s. Viswaayanm Prime Plots, Rep by its Managing Partner M. Sravanth and others .... Defendants
To,
Mr. REPALA HANUMANTHA RAO, Late. Repala Rama Lachaiah, Aged about 59 years, Occ: Business, R/o. Kothaguda Opp: Harsha Toyota Showroom, Serilingampally Post & Mandal, Rangareddy District.
.... Defendant No.3

WHEREAS the Plaintiff has filed the above Suit for Perpetual Injunction against You & Others in respect of the Suit Schedule of Property, and as you avoiding service of Suit summons and IA notices in the above mentioned Suit addressed to you.
Therefore, please take notice of summons in suit of O.S. No. 5 of 2022 are now stands posted to 30/01/2025 at 10.30 a.m. for your appearance before the above mentioned Hon'ble Court. In case of Default, thereof, the matter will be decided as **Exparte.**
(By order OF THE COURT)
K. Lakshman & E. Vishnuvardhan Advocates
Flat No.201, Maruthi Veedhi, Second Floor, Beside CBI Bank, Monda Market, Secunderabad – 500003.
Ph:8143684429 / 9581273760

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
(CIN : L24239AP2005PLC047518)
రిజిష్టర్డు ఆఫీసు:లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ, బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.
కార్పొరేట్ ఆఫీసు: 2వ అంతస్తు, సెరీన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ, ఇండియా.
Tel: +91 40 3980 4333 ; Fax : +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయడినవి

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,415.05	1,223.70	1,194.92	3,833.66	3,601.16	5,040.83
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	130.68	22.81	34.62	171.95	129.09	236.36
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	130.68	22.81	34.62	171.95	129.09	236.36
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	92.94	19.95	23.34	125.57	87.25	162.27
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	91.47	19.53	22.29	123.99	82.12	159.40
6	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత) అట్రిబ్యూటెడ్						
	1) కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు	92.30	19.84	23.14	124.65	84.94	160.55
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు	0.64	0.11	0.20	0.92	2.31	1.72
7	కాలవ్యవధి అట్రిబ్యూటెడ్ కొరకు పూర్తి సమగ్ర ఆదాయం						
	1) కంపెనీయొక్క ఈక్విటీ వాటాదారులు	90.83	19.42	22.09	123.07	79.81	157.68
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు	0.64	0.11	0.20	0.92	2.31	1.72
8	ఈక్విటీ వాటా మూలధనం	107.85	107.83	107.79	107.85	107.79	107.79
9	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు						4,003.16
10	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)						
	1. బేసిక్ : రూ.*	1.71	0.37	0.43	2.31	1.58	2.98
	2. డైల్యూటెడ్: రూ.*	1.71	0.37	0.43	2.31	1.57	2.97

* ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు వార్షికం కానివి.

గమనికలు:

1) 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం.

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,265.19	1,184.85	1,132.19	3,566.97	3,397.87	4,812.39
2	పన్నుకు ముందు లాభం	76.72	58.09	56.70	173.61	137.16	301.47
3	పన్ను తరువాత లాభం	57.27	42.44	42.64	128.49	102.38	223.70
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	57.55	42.73	41.42	129.34	98.71	222.94

2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విదంగా ఉన్నవి. త్రైమాసికం/ తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజి వెబ్‌సైట్ మరియు కంపెనీ వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com నందు అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని క్రింద ఇచ్చిన QR CODE స్కాన్ చేయడం ద్వారా కూడా పొందవచ్చును.

3) ఆడిట్ కమిటీచే సమీక్షించినట్లుగా కంపెనీ యొక్క పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 24 జనవరి, 2025న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24 జనవరి, 2025

బోర్డు ఆదేశాల మేరకు
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
డా. సత్యనారాయణ చావ
పూర్తికాలిక డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

సిపిఎం రాష్ట్ర 4వ మహాసభ షురూ

- నేడు భారీ ర్యాలీ.. బహిరంగ సభ
- 26-28 తేదీల్లో ప్రతినిధుల సభ
- హాజరుకానున్న బృందాకరత్, బివి రాఘవులు, తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్, కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో ఈ నెల 25-28 తేదీల్లో జరగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలకు సంగారెడ్డి ముస్తాబైంది. హోర్డింగ్స్, ఎర్రజెండాలు, తోరణాల అలంకరణతో పారిశ్రామిక ప్రాంతం ఎరుపెక్కి అరుణమయంగా మారింది. ఎటు చూసినా ఎర్రజెండాల తోరణాలు రెపరెపలాడుతున్నాయి. సంగారెడ్డి పట్టణం విరబూసిన ఎర్ర మందారంలా మెరుస్తోంది. సంగారెడ్డి ఉద్యమ చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నందున అత్యంత విజయవంతంగా జరిపేందుకు ఆహ్వాన సంఘం అనేక ఏర్పాట్లు చేసింది. వినూత్న రీతిలో మహాసభల ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. బహుముఖ కార్యక్రమాల ద్వారా ఎర్రజెండా విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లింది. 25న భారీ ప్రదర్శన, బహిరంగ సభ, 26-28 తేదీల్లో ప్రతినిధుల సభలు జరగనున్నాయి. బహిరంగ సభ, ప్రతినిధుల సభ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.

ఎర్రజెండాల రెపరెపలు

సంగారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతమైన లింగంపల్లి చౌరస్తా నుంచి ముంబయి జాతీయ రహదారి వెంట ప్రతినిధుల సభలు జరిగే గోకుల్ గార్డెన్ వరకు ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరించారు. ఎన్‌హెచ్ పొడవునా భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం ఫొటోలతో కూడిన హోర్డింగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంగారెడ్డి పట్టణంలోని చౌరస్తా నుంచి ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల వరకు హోర్డింగ్స్, ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరించారు. ఎటు చూసినా ఎర్రజెండా రెపరెపలే కనిపిస్తున్నాయి. పట్టణంలోని ప్రజా పోరాట కేంద్రాలుగా ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య, కేవల్ కిషన్ భవన్‌లను మెర్క్యూర్ లైట్స్‌తో ముస్తాబు చేశారు. బహిరంగ సభ జరిగే పీఎస్ఆర్ గ్రౌండ్స్‌ను సిపిఎం మహనీయుల ఫొటోలతో కూడిన హోర్డింగ్స్, భారీ ప్లెక్సీలు, ఎత్తైన ఎర్రజెండాలు, తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. ఎటు చూసినా జాతీయ రహదారి పొడవునా సిపిఎం రాష్ట్ర మహాసభల ప్రచారానికి సంబంధించిన గోడరాతలు, పోస్టర్లతో నింపేశారు.

వినూత్న పద్ధతుల్లో ప్రచార కార్యక్రమాలు

ఏరియా కమిటీ స్థాయి నుంచి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించే స్థాయికి ఎదిగిన సంగారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ వినూత్న పద్ధతుల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. ఇప్పటికే జీపుజాత ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మహాసభల ప్రచారం చేశారు. మెడికల్, రక్తదాన శిబిరాలు, ముగ్గులు, క్రీడా పోటీలు, సెమినార్స్, సదస్సులు, సమావేశాలు, జనకవనం, సాంస్కృతికోత్సవాలు, ఫొటో ఎగ్జిబిషన్, కోలాట, పాటల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో పార్టీ చిన్నదే అయినప్పటికీ శక్తికి మించి బలమైన ఉద్యమ కేంద్రాలకు తీసిపోని రీతిలో మహాసభలకు ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలు చేయడంతో సిపిఎం.. అన్ని వర్గాల ప్రజల్ని ఆకర్షించగల్గుతుంది.

నేడు బహిరంగ సభ..
హాజరుకానున్న బృందాకరత్, బివిఆర్, తమ్మినేని

సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని పిఎస్ఆర్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్కరాములు హాజరుకానున్నారు. వీరితో పాటు జాతీయ, రాష్ట్ర నాయకత్వం కూడా సభలో ప్రసంగిస్తారు. ముందుగా స్థానిక ఐబీ కార్యాలయం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు భారీ ప్రదర్శన ప్రారంభంకానుంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు, కార్మికులు, రైతులు, కూలీలు, మహిళలు, దళితులు, గిరిజనులు, యువజనులు, కళాకారులు భారీగా తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలి వచ్చేందుకు వాహనాలు సమకూర్చుకున్నారు. వివిధ వృత్తులకు చెందిన వాళ్లు మోకుముస్తాదు, వలలు, డోలువాయిద్యాలతో కోలాట, డప్పు, నృత్య కళాకారులు, పిఎన్ఎం కళాకారులు ఆటా-పాటా-మాటలతో ప్రదర్శనలో పాల్గొననున్నారు. జాతీయ స్థాయిలో రైతు ఉద్యమానికి మద్దతు తెలపడంతో ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించబోతున్నారు.

అద్భుతంగా ప్రతినిధుల ప్రాంగణం

మూడు రోజులు పాటు జరిగే ప్రతినిధుల సభకు స్థానిక గోకుల్ గార్డెన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. మహాసభ ముఖద్వారాన్ని భారీ హోర్డింగ్స్, ఆర్చీలు, జెండాలు, తోరణాలతో అలంకరించారు. కమ్యూనిస్టు మహనీయుల ఫొటోలతో భారీ ప్లెక్సీలు కట్టారు. జాతీయ, రాష్ట్ర నాయకులు, ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన స్వాగత ప్రాంగణం ఎర్రకాంతుల్ని విరజిమ్ముతోంది. ప్రతినిధుల సభ వద్ద మీడియా పాయింట్, మెడికల్ క్యాంపు, పుస్తక ప్రదర్శన, ఫొటో ఎగ్జిబిషన్, అమరవీరుల స్మారక స్థూపం, పార్టీ జెండా దిమ్మె ప్రత్యేకార్షణగా నిలుస్తున్నాయి.

చారిత్రాత్మక నేపథ్యంలో మహాసభలు
: చుక్క రాములు, ఆహ్వాన సంఘం చైర్మన్

దేశం, రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల రీత్యా సంగారెడ్డిలో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలకు చారిత్రాత్మక నేపథ్యముంది. దేశంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంతో పాటు ప్రమాదకరమైన మతోన్మాద పోకడలు పెరిగాయి. వీటికి వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడే వామపక్షాలు మరింత బలపడాల్సిన అవసరముంది. అందులో భాగంగా సిపిఎం తన సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్ర 4వ మహాసభను సంగారెడ్డిలో నిర్వహిస్తుంది. ప్రజల సంపూర్ణ సహకారంతో మహాసభల్ని విజయవంతంగా నిర్వహించేందుకు శక్తివంచన లేకుండా కృషి జరుగుతోంది. బహిరంగ సభకు పార్టీ శ్రేణులతో పాటు కార్మికవర్గం, రైతులు, మహిళలు, సామాజిక శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చాం.

ప్రతినిధుల సభలో ప్రకాశ్‌కరత్ ప్రారంభోపన్యాసం..

నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర మహా సభలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ, ప్రతినిధుల సభలు జరిగే ప్రాంతంలో ఎర్రజెండాలు, తోరణాలు, హోర్డింగ్స్, ఆర్చీలతో అలంకరించారు. అదే విధంగా మహాసభలకు ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ సమన్వయకర్త ప్రకాశ్‌కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్, బివి రాఘవులు హాజరుకానున్నారు. ప్రకాశ్‌కరత్ ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరై సౌహార్ద్ర సందేశం ఇవ్వనున్నారు. మిగతా వామపక్ష నేతలూ హాజరయ్యే అవకాశం ఉంది. మహాసభలకు 700 మంది ప్రతినిధులతో పాటు పరిశీలకులు, ఆహ్వానితులు హాజరుకానున్నారు. వీరికి నాలుగు రోజుల పాటు ఉండేందుకు వసతి, భోజన ఏర్పాట్లను ఆహ్వాన సంఘం చేసింది.



బ్యాంకు ఉద్యోగిని ప్రశ్నిస్తున్న పింఛన్‌దారులు

పింఛను డబ్బులు రుణానికి జమ చేయడమేంటి..?

- దొంతి యూనియన్ బ్యాంకు ముందు పింఛనుదారుల ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆధారం లేని వృద్ధులకు ఆసరాగా ప్రభుత్వం ప్రతి నెలా అందిస్తున్న ఆసరా పింఛను డబ్బులు రుణ ఖాతాలోకి జమ చేసుకోవడమేంటని పింఛన్‌దారులు బ్యాంకు ఎదుట ఆందోళన చేపట్టిన సంఘటన దొంతి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని దొంతిలో ఉన్న యూనియన్ బ్యాంకులో గుండ్లపల్లి రైతులకు క్రాప్ లోన్లు ఉన్నాయి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఆశపడ్డ రైతులకు నిరాశ మిగిలింది. ఈ సమయంలో లబ్దిదారుల ఖాతాల్లో పడుతున్న ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్ డబ్బులను బ్యాంకు వాళ్లు క్రాప్‌లోన్ కింద జమ చేసుకోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దొంతిలోని యూనియన్ బ్యాంకు ఎదుట బాధిత 126 మంది రైతులు, పింఛన్ దారులు ఆందోళన చేపట్టి, బ్యాంకు అధికారులను నిలదీశారు. పింఛన్ డబ్బులు మీరు జమ చేసుకుంటే మేమెట్లా బతకాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మాజీ సర్పంచులు గొర్రె వెంకట్ రెడ్డి, తాటి కిష్టయ్య, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు వంచ సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, బోల్ల సదానందం, ఎల్కంటి వినోద్ కుమార్ సంఘీభావం తెలిపి పింఛన్ డబ్బులు తిరిగి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిములు యాదవ్, కృష్ణ, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ హరగోపాల్

ఆదివాసీలను అడవికి దూరం చేసేందుకే ఎన్‌కౌంటర్లు

- ఖనిజ సంపదపై కేంద్రం కుట్ర : ప్రొ హరగోపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆదివాసీలను అడవి నుంచి దూరం చేసేందుకే కేంద్రం బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని పౌర హక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ జి హరగోపాల్ అన్నారు. ప్రకృతిని దోపిడీ చేసి, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ బస్తర్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో శుక్రవారం ప్రజా సంఘాలు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ పేరిట బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు భూమిపై హక్కును రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్ బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నాయని విమర్శించారు. మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విఘాతమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలతో చర్చలు జరపాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్లు అన్నీ ప్రభుత్వ హత్యలేనని, ఆపరేషన్ కగార్ హత్యాకాండను వెంటనే నిలిపివేసి చర్చలు జరపాలని కోరారు. ఆదివాసీ ప్రజలకు సంఘీభావంగా పౌర సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, పియుసిఎల్ అధ్యక్షులు బాలకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి జయ వింధ్యాల తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ నరేంద్ర కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులర్ డైరెక్టర్‌గా డాక్టర్ నరేంద్ర కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమిక్ డైరెక్టర్‌గా డాక్టర్ శివరామ్‌ప్రసాద్‌ను నియమించారు. ఆయన ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, అకాడమిక్ ఇంచార్జ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర విభజన తర్వాత ఉద్యోగాల పంపకంలో డిఎంఇ పోస్ట్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లింది. పోస్ట్ క్రియేట్ చేయకుండా, ఇంచార్జ్ ఏర్పాట్లతోనే నెట్టుకొచ్చింది. పదేండ్ల తర్వాత పోస్టును క్రియేట్ చేసి, సీనియర్ అడిషనల్ డిఎంఇని రెగ్యులర్ డిఎంఇగా ప్రస్తుత ప్రభుత్వం నియమించింది.

హైటెక్స్‌లో ఎన్‌కోర్-ఆల్కమ్ స్టాల్ ఏర్పాటు

- సందర్శించిన కోమటిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్

హైటెక్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎస్‌టెక్ ట్రేడ్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన ఎన్‌కోర్-ఆల్కమ్ స్టాల్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీ రూపొందించిన అత్యాధునిక, వినూత్న ఉత్తత్తులను మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ప్రముఖ ఆర్కిటెక్ట్ నిరూప్ కుమార్ రెడ్డి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. సంస్థ తయారు చేసిన భారత్‌లో అతిపెద్ద 20 అడుగుల స్లైడింగ్ డోర్ గురించి ఎన్‌కోర్ ఉడ్‌క్రాఫ్ట్ ఫౌండర్ అవుతు శివకోటిరెడ్డి మంత్రికి వివరించారు.

మల్లు స్వరాజ్యం వారసత్వాన్ని కొనసాగిస్తాం

- కమ్యూనిస్టుల ద్వారానే అసమానతలు లేని సమాజ నిర్మాణం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరువలేనిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభ నేపథ్యంలో మల్లు స్వరాజ్యం స్వగ్రామమైన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం స్వరాజ్యం స్మారక జ్యోతిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాటి వీరతెలంగాణ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు ఆ పోరాట వారసత్వాన్ని ఈ ప్రాంత ప్రజలు కొనసాగిస్తున్నారన్నారు. దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయన్నారు. ఆ పోరాటంలో కొత్తగూడెం గ్రామానికి చెందిన మల్లెపాక మైసయ్య అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఎంతోమంది కమ్యూనిస్టు యోధులను తయారుచేసిన గడ్డ కరివిరాల కొత్తగూడెం అన్నారు. ఇది కామ్రేడ్ భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మల్లెపాక మైసయ్య, భీమ్‌రెడ్డి కుశవరెడ్డి, వర్ధెల్లి బుచ్చి రాములు లాంటి అనేకమంది కమ్యూనిస్టు యోధులు పుట్టిన గడ్డ అని చెప్పారు. దోపిడీ, వివక్ష అంతం కావాలంటే కమ్యూనిస్టులే అధికారంలోకి రావాలన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఒక్కో ఊరికి ఒక చరిత్ర ఉందని వివరించారు.

స్వరాజ్యం స్మారక జ్యోతిని ప్రారంభిస్తున్న జూలకంటి, మల్లు లక్ష్మి తదితరులు

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి

అమరవీరులు చేసిన త్యాగాలను వృథా కానివ్వబోమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు చనిపోయారని గుర్తు చేశారు. దేశంలో 70 ఏండ్లుగా ధనస్వామ్య పార్టీలు అనుసరిస్తున్న విధానాలతో విసుగు చెందిన ప్రజలు కమ్యూనిస్టు పార్టీ వైపు ఆలోచిస్తున్నారన్నారు. నాటి పోరాట అమరవీరుల ఆశయ సాధన కోసం నేటి యువత కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు కొత్తగూడెం గ్రామంలో మల్లెపాక మైసయ్య స్మారక స్థూపానికి నివాళి అర్పించి, తుంగతుర్తి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి, కొప్పుల రజిత, మద్దెల జ్యోతి, తిరుమలగిరి, మద్దిరాల, నాగారం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, పోలోజు సైదులు, దేవరకొండ యాదగిరి నాయకులు పల్లా సుదర్శన్, తాటి విజయమ్మ, ఓరుగంటి అంతయ్య, గడ్డం ఎల్లయ్య, దేవరాజ్, బోనాల వెంకన్న, పేర్ల పాపయ్య, మట్టపల్లి లింగయ్య, మిట్టగడుపుల లచ్చయ్య, జాజిగల్ల ముత్తయ్య, మడిపెద్ది యాదగిరి, ఎలగందుల విష్ణుమూర్తి పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలు

- రైతు ఆత్మహత్యల అధ్యయన వేదిక కమిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రైతులకు బూటకపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని రైతు ఆత్మహత్యల అధ్యయన వేదిక కమిటీ చైర్మన్, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయకపోవడంతో రైతులు అప్పుల భారంతో ప్రాణం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అన్నదాతల స్థితిగతులు, ప్రభుత్వ విధానాలు తెలుసుకునేందుకు బిఆర్ఎస్ వేసిన అధ్యయన కమిటీ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించింది. ఇటీవల ఓ బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బేల మండలం రేణిగూడకు జాదవ్ దేవురావు కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు మాజీ మంత్రులు జోగు రామన్న, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, యాదవ రెడ్డి, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్‌తో కలిసి పరామర్శించారు. ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి జోగు రామన్న రూ.లక్ష సాయాన్ని అందించారు. అనంతరం ఆదిలాబాద్ రూరల్ మండలం రామాయిలో పంట పొలాలను పరిశీలించారు. రైతులను పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాపల్‌గూడలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అన్నదాతలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీకి తెలియజేశారు.

సిఎం రేవంత్‌కు అభినందనలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకుని భారీ పెట్టుబడులతో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని పలువురు అభినందించారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఆయన్ను ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు కలిసి అభినందించారు. దావోస్ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. తెలంగాణకు రూ. 1,78,950 కోట్ల రికార్డుస్థాయి పెట్టుబడులు తీసుకురావడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడీ భవనం పెచ్చులూడి చిన్నారులకు గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అంగన్వాడీ భవనం పెచ్చులూడి మీద పడడంతో ఐదుగురు చిన్నారులకు గాయాలయిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగింది. గాయపడ్డ చిన్నారులను హుటాహుటినా ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ అంగన్వాడీ కేంద్రంలో 15 మంది చిన్నారులు చదువుతున్నారు. అయితే శుక్రవారం అంగన్వాడీ భవనం పెచ్చులూడి ఒక్కసారిగా మీదపడటంతో.. వనిత, అభిలాష్, అంకిత, హారికతో పాటు మరో చిన్నారి మొత్తంగా ఐదుగురికి గాయాలయ్యాయి. దాంతో ఆ చిన్నారులను 108 అంబులెన్స్ ద్వారా నారాయణఖేడ్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, విషయం తెలుసుకున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి.. చిన్నారులు, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ ఘటనకు బాధ్యులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా గాయపడిన వారిలో ముగ్గురుని డిశ్చార్జ్ చేయొచ్చని.. ఇద్దరిని 24 గంటలు అబ్జర్వేషన్‌లో పెట్టాలని వైద్యులు చెప్పారు.

చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే..

అంగన్వాడీ ప్రమాద ఘటన గురించి తెలియగానే నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి చిన్నారులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అంగన్వాడీ భవనానికి సరిగ్గా మరమ్మతులు చేయించలేదని, దాంతో ఈ దుర్ఘటన జరిగిందన్నారు. ఇది పూర్తిగా గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చిన్నారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

- జనాభాకు అనుగుణంగా తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వండి
- కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు పొంగులేటి విజ్ఞప్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన పదేళ్లలో పేదల ఇళ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇళ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణకు అవసరమైన ఇళ్లను మంజూరు చేయాలలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఒక రోజు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో మంత్రి పొంగులేటి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు మంత్రులు కలిసి కరీంనగర్‌కు వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత జరిగిన సమావేశంలోనూ మంత్రి పొంగులేటి హౌసింగ్‌కు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు.

"గత ప్రభుత్వం గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హౌసింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేసింది. ఉద్యోగులను ఇతర శాఖలలో సర్దుబాటు చేసింది. ఈ పరిస్థితుల్లో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి, అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాం. సర్వే ప్రకారం రాష్ట్రంలో అర్హత పొందిన ఇల్లు లేని వ్యక్తులు సుమారు 44 లక్షల వరకు ఉన్నారు. లబ్దిదారుల అర్హత, జియో ట్యాగింగ్, వారి ప్రస్తుత నివాసం వంటి విషయాలను డాక్యుమెంటేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించాం. దీనితో ఇంటింటి సర్వే నిర్వహించాం. 360 డిగ్రీ టూల్‌తో డెస్క్ వెరిఫికేషన్ జరిగింది. తుది జాబితాల రూపకల్పన కోసం గ్రామ సభలు నిర్వహించాం. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో వేగవంతమైన పట్టణీకరణ జరుగుతుంది. 26 జిల్లాల్లోని 6,867 గ్రామాలను ఇటీవల యూడిఏ కిందికి తీసుకు రావడం జరిగింది. వీటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో చేర్చాలి" అని మంత్రి విజ్ఞప్తి చేశారు. "ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేజ్ -1 ప్రకారం దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఇళ్లు మంజూరు కాగా తెలంగాణకు 1.58 లక్షల ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయి. ఇది మొత్తం మంజూరులో 0.79 శాతం. భారతదేశ పట్టణ జనాభాలో తెలంగాణ 8 శాతం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మరో 24 లక్షల ఇళ్లను పొందడానికి అర్హత కలిగి ఉంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలి " అని మంత్రి పొంగులేటి కోరారు.

విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

- నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు, ప్రజా సంఘాల ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఐరన్ స్టీల్ రాడ్లను లారీ నుంచి కిందికి దింపుతున్నప్పుడు కరెంట్ షాక్ తగిలి కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుంబాలపల్లి గ్రామానికి చెందిన రాధా, కొండయ్య భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు ఉపాధి కోసం సంతోష్‌నగర్ ప్రాంతానికి కొంతకాలం క్రితం వలస వచ్చారు. కొండయ్య హమాలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే గురువారం లక్ష్మీగూడ ప్రాంతంలోని వరుణ్ స్టీల్ షాప్‌లో కొండయ్య లారీలో నుంచి స్టీల్ రాడ్స్‌ను కిందకు దింపుతున్న సమయంలో అక్కడే ఉన్న కరెంటు వైర్‌కు స్టీల్ రాడ్డు తగిలి కరెంటు షాక్‌కు గురై కొండయ్య కింద పడిపోయాడు. ఇది గమనించిన తోటి కార్మికులు వెంటనే కరెంట్ ఆఫ్ చేసి అతన్ని ఒవైసి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే కొండయ్య మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

స్టీల్ షాప్ యజమాని నిర్లక్ష్యం కారణంగా కొండయ్య మృతి చెందాడని, తగిన నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు, ప్రజా సంఘాలు, కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున స్థానికులు, కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వెంటనే పోలీసులు యజమానితో చర్చించి నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పడంతో రోడ్డుపై ధర్నా చేస్తున్న వారంతా పోలీస్ స్టేషన్‌లో బైఠాయించారు. సిఐటియు నాయకులు, ప్రజా సంఘాలు యజమానితో చర్చలు జరపడంతో కొండయ్య కుటుంబ సభ్యులకు రూ.8లక్షల నష్టపరిహారం ఇవ్వడానికి యజమాని ఒప్పుకున్నాడు. అందులో భాగంగా మొదట రూ.రెండు లక్షలు దాన సంస్కారాలకు, మిగతా రూ.ఆరు లక్షలు కుటుంబ సభ్యులకు బ్యాంకు ద్వారా నగదును బదిలీ చేస్తానని స్టీల్ షాప్ యజమాని రాతపూర్వకంగా రాసి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ధర్నాలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, సిపిఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, పొట్టపాక రామస్వామి, రాజేంద్రనగర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య, కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్, అదేవిధంగా కంబాలపల్లి గ్రామం నుంచి వచ్చిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రహదారిపై ఆందోళన చేస్తున్న మృతుని కుటుంబ సభ్యులు, స్థానికులు

నాగోల్‌లో ఎసర్ ఎలక్ట్రిక్ కొత్త స్టోర్ ఏర్పాటు

ప్రజాశక్తి - హైదరాబాద్

పర్యావరణ అనుకూలమైన మొబిలిటీ పరిష్కారాలలో ప్రముఖమైన ఎసర్ ఎలక్ట్రిక్ శుక్రవారం హైదరాబాద్‌లోని నాగోల్ ప్రాంతంలో తన తాజా రిటైల్ షోరూమ్‌ను ప్రారంభించింది. ఇది తమ సంస్థకు పెరుగుతున్న రిటైల్ షోరూమ్ నెట్‌వర్క్‌లో మరొక మైలురాయి అని ఎసర్ పేర్కొంది. తమ అత్యాధునిక వాహనాలు అధిక పనితనం, స్లీక్ డిజైన్లు, పర్యావరణ ప్రయోజనాలతో పబ్లిక్‌ను ఆకర్షిస్తున్నాయని ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో బాలసాని లక్ష్మీ నారాయణ, ఈబైక్‌గో కో ఫౌండర్ హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.